International Labour Organization

# తెలివిగా ప్రయాణించండి - తెలివిగా పనిచేయండి

## ఖతార్లోని  భారత వలస కార్మికుల సహాయార్థం



సురక్షితమైన వలసకి మద్దతు, వలస కార్మికుల హక్కుల రక్షణ

ILO భారతదేశ కార్యాలయం

కాపీరైట్ © అంతర్జాతీయ కార్మిక సంస్థ 2015
మొదటి ప్రచురణ 2015

యూనివర్సల్ కాపీరైట్ ఒప్పందంలోని 2వ ప్రోటోకాల్ కింద అంతర్జాతీయ కార్మిక కార్యాలయ ప్రచురణలకి కాపీరైట్ వర్తిస్తుంది. అయితే మూలాన్ని సూచించాలన్న షరతుతో ఈ ప్రచురణల నుండి కొద్దిపాటి విషయాన్ని ఎలాంటి అధికార అనుమతి లేకుండా ఉపయోగించుకోవచ్చు/పునర్ముద్రించుకోవచ్చు. పునర్ముద్రణ లేదా అనువాదపు హక్కుల కోసం, ILO పబ్లికేషన్స్(రైట్స్ అండ్ పర్మిషన్స్), ఇంటర్నేషనల్ లేబర్ ఆఫీస్, CH - 1211, జెనీవా-22, స్విట్జర్లాండ్ ని సంప్రదించండి లేదా pubdroit@ilo.org కి ఈమెయిల్ చేయవచ్చు. అంతర్జాతీయ కార్మిక కార్యాలయం అలాంటి దరఖాస్తులని స్వాగతిస్తుంది.

పునర్ముద్రణ హక్కుల సంస్థలతో రిజిస్టర్ చేసుకున్న గ్రంథాలయాలు, సంస్థలు, ఇతర వాడకందారులు, ఈ ఉద్దేశానికై జారీ చేసిన లైసెన్సులకు అనుగుణంగా కాపీలను తయారుచేసుకోవచ్చు. మీ దేశంలో పునర్ముద్రణ హక్కుల సంస్థ కోసమై www.ifrro.orgని సందర్శించండి.

---

*ILO Cataloguing in Publication Data*

తెలివిగా ప్రయాణించండి - తెలివిగా పనిచేయండి: ఖతార్‌లోని భారత వలస కార్మికులకి సహాయ పుస్తకం/ అంతర్జాతీయ కార్మిక సంస్థ, ILO భారతదేశ కార్యాలయం - న్యూఢిల్లీ: ILO, 2015

ISBN: 9789228295603; 9789228295610 (web pdf)

అంతర్జాతీయ కార్మిక సంస్థ; దక్షిణాసియా ILO DWT మరియు ILO భారతదేశ కార్యాలయం
అంతర్జాతీయ వలస/ వలస కార్మికుడు(రాలు)/భారతీయుడు/కార్మికుల హక్కులు/ పని పరిస్థితులు/చట్టపరమైన అంశం/ఖతార్

**ఈ ప్రచురణ యూరోపియన్ యూనియన్ సహాయంతో నిర్మితమయ్యింది. ఈ ప్రచురణలోని విషయాలను ఏరకంగానూ యూరోపియన్ యూనియన్ అభిప్రాయాల ప్రతిఫలనాలుగా భావించకూడదు.**

14.09.2

---

ILO ప్రచురణల్లో ఉపయోగించే పదబంధాలు - ఇవి యునైటెడ్ నేషన్స్ వాడుకతో సరిపోలుతాయి - మరియు వాటిలో విషయాన్ని సమర్పించే తీరు, ఏ దేశానికి లేదా ప్రదేశానికి లేదా ప్రాంతానికి లేదా దాని అధికారులకి లేదా దాని సరిహద్దు స్పష్టీకరణలకి చెందిన చట్టపరమైన హోదాపై అంతర్జాతీయ కార్మిక కార్యాలయం ఎలాంటి అభిప్రాయాన్నీ వ్యక్తీకరిస్తున్నట్టు కాదు.

సంతకం చేసిన వ్యాసాలు, అధ్యయనాలు మరియు ఇతర రచనలలో వ్యక్తీకరించిన అభిప్రాయాల బాధ్యత పూర్తిగా రచయితలదే. వాటిలో వ్యక్తపరిచిన అభిప్రాయాలకు, వాటి ప్రచురణను, అంతర్జాతీయ కార్మిక కార్యాలయపు ఆమోదంగా భావించకూడదు. సంస్థల మరియు వాణిజ్య ఉత్పత్తుల పేర్లను మరియు ప్రక్రియల ఉటంకింపులకు అర్థం అంతర్జాతీయ కార్మిక కార్యాలయం వాటికి ఆమోదాన్ని తెలుపుతున్నట్టు కాదు. అదేరీతిలో, ఓ నిర్దిష్ట సంస్థ, వ్యాపార ఉత్పత్తి లేదా ప్రక్రియను పేర్కొనకపోవడానికి అర్థం వాటిని నిరాకరిస్తున్నట్టూ కాదు.

ILO ప్రచురణలు మరియు ఎలెక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రధాన పుస్తక విక్రేతల నుండి లేదా చాలా దేశాలలో ఉన్న ILO స్థానిక కార్యాలయాల నుండి లేదా ILO పబ్లికేషన్స్(రైట్స్ అండ్ పర్మిషన్స్), ఇంటర్నేషనల్ లేబర్ ఆఫీస్, CH - 1211, జెనీవా-22, స్విట్జర్లాండ్, నుండి నేరుగా పొందవచ్చు. కొత్త ప్రచురణల క్యాటలాగులు లేదా పట్టికలు పై చిరునామాలో లేదా ఈమెయిల్:pubvente@ilo.org ద్వారా ఉచితంగా పొందవచ్చు.

మా వెబ్ సైటుని సందర్శించండి :www.ilo.org/publns లేదా www.ilo.org/asia

---

భారతదేశంలో ముద్రితం

## ఖతార్‌లో మీరు పనిచేస్తున్నారా లేదా పనిచేయాలనుకుంటున్నారా?



ఈ బుక్లెట్‌లోని సమాచారం మీరు చాలా సురక్షితంగా ఉండడంలో, సురక్షితంగా మరియు లాభదాయకంగా పనిచేయడంలో మీకు సాయపడుతుంది. శ్రమదోపిడీని లేదా వేధింపుల నుండి తప్పించుకోవడంలో కూడా ఇది మీకు సాయపడుతుంది.

ఎప్పుడూ గుర్తుంచుకోండి, ఖతార్‌లో మీ బాగోగులు చూసుకోగల సరైన వ్యక్తి, మీరే !



**అందుకే తెలివిగా ప్రయాణించండి - తెలివిగా పనిచేయండి !**

## విషయాలను తెలుసుకోండి - అప్రమత్తంగా ఉండండి

ప్రతీ రోజూ - మీలాంటి - ఎంతో మంది భారతీయులు పని కోసం ఖతార్‌లో అడుగుపెడుతున్నారు. కొత్తగా వచ్చిన చాలా మంది ప్రవాసీయులు పెద్దగా ఎలాంటి సమస్యా లేకుండానే పనిలో చేరిపోతారు. కానీ కొంతమంది ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉంటారు.

ఇలాంటి కష్టమైన పరిస్థితుల నివారణకు మార్గాలున్నాయి. మీరు వేధింపులకి గురైన పరిస్థితుల్లో కూడా మీకు సాయం చేయడానికి మనషులున్నారు.



## మీకు హక్కులు ఉన్నాయి

మీ చట్టపరమైన హోదాతో సంబంధం లేకుండా, మనుషులుగా మీకున్న హక్కులకి గౌరవం, సంరక్షణ అందుకునే హక్కు, వేధింపులు, దోపిడీ లేకుండా జీవించే హక్కు మీకున్నాయి.

మీరు ఖతార్‌లో పనిచేసేటప్పుడు ఈ గైడు మీకు మీ హక్కులను గురించి - అలాగే బాధ్యతలను - గురించి తెలుపుతుంది. వలస కార్మికుడిగా మీ పరిస్థితిని తమ స్వప్రయోజనానికి అనుకూలంగా మార్చుకునే వ్యక్తుల నుండి ఈ సమాచారం మిమ్మల్ని రక్షిస్తుంది.

## ఖతార్‌కు ప్రయాణించే ముందు, మొదట మీరు ఈ కింది విషయాలను తెలుసుకోండి

- గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్(GCC) దేశాలలో ఖతార్‌తో సహా, ప్రతీ ఒక్కటి, తమ వలస కార్మికుల వ్యవహారాలని స్పాన్సర్‌షిప్ లేదా కఫలా వ్యవస్థ ద్వారా చూస్తాయి. ఈ వ్యవస్థలో ఆర్థికపరమైన, చట్టపరమైన మీ పూర్తి బాధ్యత మీ యజమానిదే(వీరిని స్పాన్సర్ లేదా కఫీల్ అంటారు). మీకు రెసిడెన్స్ పర్మిట్(నివాస పరిమితి)ని, ఖతార్ ID కార్డు(గుర్తింపు కార్డు)ని అందివ్వటం మీ యజమాని బాధ్యత. ఆ రకంగా, ఈ దేశంలో పని చేయడానికి, జీవించడానికి సంబంధించిన మీ చట్టపరమైన హోదా పూర్తిగా మీ యజమానిపై ఆధారపడి ఉంటుంది, మీ యజమాని అనుమతి లేకుండా మీరు దేశంలోకి రాలేరు, దేశాన్ని విడిచి బయటికి పోలేరు. మీ యజమాని ఓ స్థానిక పౌరుడు కావచ్చు లేదా ఓ కంపెనీ కావచ్చు.

- ఖతార్‌లోని ప్రైవేట్ రంగ కార్మికుల వ్యవహారాలని ఆ దేశపు లేబర్ లా(కార్మిక చట్టం) నియంత్రిస్తుంది. మీరొక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తోంటే, కార్మిక చట్టం హామీ ఇచ్చే హక్కులను పొందే మీకు హక్కుంది. అయితే, ఇందుకు మినహాయింపులూ ఉన్నాయి. మీరు కనుక ఇంటిపని కార్మికుడు (అంటే ఓ ప్రైవేటు ఇంట్లో పనిమనిషి లేదా తోటమాలి), వ్యవసాయ కార్మికుడు, క్యాజువల్ కార్మికుడు, ప్రభుత్వ శాఖ లేదా సైన్యం లేదా పోలీసు లేదా రక్షణ దళ సభ్యుడు అయితే, మీరు ఈ లేబర్ లా కిందికి రారు. అంటే, కేవలం మీరు యజమానితో కుదుర్చుకునే కాంట్రాక్టుతోనే మీకు రక్షణ లభిస్తుంది, ఈ కాంట్రాక్టుని సివిల్ కోర్టు ద్వారా అమలుజరపవచ్చు.

- ఖతార్‌లోని *కఫలా* వ్యవస్థలోని కొన్ని అంశాలను ఇప్పుడు సమీక్షిస్తున్నారు/మారుస్తున్నారు. *కఫలా* వ్యవస్థకి మార్పులపై ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించినా, ఆ నిర్ణయాన్ని ఇంకా అమలు చేయాల్సి ఉంది. మీరు ఎప్పటికప్పుడు ఈ విషయాలను గురించి తెలుసుకుంటూ ఉండాలి.



## మీరు భారతదేశాన్ని వదిలివెళ్ళేటప్పుడు, మీ వద్ద కింది డాక్యుమెంట్లు(పత్రాలు) కచ్చితంగా ఉండాలి

- కనీసం ఆరు నెలల పాటు చెల్లుబాటయ్యే పాస్‌పోర్టు, మరియు ఆతిథ్య దేశం నుండి చెల్లుబాటయ్యే కచ్చితమైన వీసా.
- ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్(ప్రవాసీయుల సంరక్షణా అధికారి) అందించే ఎమిగ్రేషన్ క్లియరెన్స్ డాక్యుమెంటు(అంటే, దేశం వదిలివెళ్ళచ్చు అని పేర్కొనే పత్రం).
- చెల్లుబాటయ్యే మీ భారతీయ భీమా సర్టిఫికేట్ కాపీ( ప్రవాసీ భారతీయ భీమా యోజన).

**భారతదేశ ఎయిర్‌పోర్టులో ఎమిగ్రేషన్ అధికారికి ఎమిగ్రేషన్ క్లియరెన్స్‌తో కూడిన పాస్‌పోర్టు చూపిస్తే చాలు.** అయితే, మీరు ఈ కింది డాక్యుమెంట్ల కాపీలను మీ దగ్గర పెట్టుకోవాలి:
- భారతీయ మిషన్ ఆమోదముద్ర వేసిన జాబ్ ఆఫర్ లెటర్ (ఉద్యోగ లేఖ); మరియు
- మెడికల్ రిపోర్ట్(వైద్య పరీక్ష నివేదిక).

- **మీ డాక్యుమెంట్ల కాపీని మీ కుటుంబం దగ్గర లేదా ఎవరైనా మిత్రుడి దగ్గర ఇచ్చిపెట్టండి.** పైన పేర్కొన్న అన్ని డాక్యుమెంట్లను జిరాక్స్ తీసి, ఒక సెట్టుని మీ కుటుంబం లేదా ఎవరైనా మిత్రుడి దగ్గర ఇచ్చిపెట్టండి. మీ దగ్గర కూడా ఒక సెట్టుని పెట్టుకోండి. మీ దగ్గర ఫోటోలు తీయగల మొబైల్ ఫోన్ ఉంటే, అన్ని డాక్యుమెంట్లని ఫోటోలు తీసిపెట్టుకోండి. ఒకవేళ మీ పేపర్ కాపీలు పోయినా లేదా పాడైనా, ఇవి సాయపడతాయి.

- **మీ స్పాన్సర్ /యజమాని వివరాలను సరిచూసుకోండి.** మీ స్పాన్సర్/యజమాని (కఫీల్) - వ్యక్తి లేదా కంపెనీ అయినా - కచ్చితమైన వివరాలను (పేరు, చిరునామా, టెలిఫోన్ నెంబర్) సరిచూసుకోండి. వీలయితే, భారతదేశాన్ని వదిలే ముందు మీ యజమానితో మాట్లాడండి. అలాగే మీ కుటుంబానికి, మీ యజమాని పేరు, ఫోన్ నెంబర్ మరియు చిరునామాలను ఇవ్వండి.

- **రిక్రూట్మెంట్ ఏజన్సీ రసీదులను, వివరాలను మీ దగ్గర ఉంచుకోండి.** మీరొక రిక్రూట్మెంట్ ఏజన్సీని ఉపయోగించుకొని ఉంటే, దాని పేరు, చిరునామా, సంప్రదించాల్సిన వ్యక్తి, అతని/ఆమె నెంబర్లని రాసిపెట్టుకోండి (మీ కుటుంబానికి లేదా స్నేహితుడికి ఇచ్చి, మీ దగ్గర కూడా పెట్టుకోండి). మీరు ఏజన్సీకి చేసిన అన్ని చెల్లింపులకి చెందిన రసీదులని ఎక్కడైనా జాగ్రత్తగా దాచుకోండి.

- **వెళ్ళేముందు ఇతరులతో మాట్లాడండి.** ఖతార్లో ఈ మధ్య పనిచేసిన లేదా పనిచేస్తోన్న వాళ్లతో మాట్లాడి అక్కడ ఉండటం గురించి, అక్కడి పని పరిస్థితుల గురించి మౌలిక సమాచారం తెలుసుకోండి.

## ఖతార్‌కి ప్రయాణించడం



**డబ్బు.** ప్రయాణించేటప్పుడు కొంత డబ్బు(US డాలర్లు)ని మీ దగ్గర పెట్టుకోండి.

**మాదక ద్రవ్యాలు (డ్రగ్స్).** డ్రగ్స్ లేదా ఇతర మాదక ద్రవ్యాలను తీసుకెళితే, ఖతార్‌లో కఠినమైన శిక్షలు పడతాయి. ఖతార్‌కు ప్రయాణించేటప్పుడు, మీరు ఎవరి నుండి కూడా - వాళ్ళు చాలా దగ్గరివాళ్లైనా సరే - ఎలాంటి గిఫ్ట్ లేదా ఐటంని తీసుకోకుండా చాలా జాగ్రత్తగా ఉండాలి.

**మందులు.** ఒకవేళ మీరు మందులు తీసుకెళ్లాల్సి వస్తే, డాక్టర్ చీటిని వెంట తీసుకువెళ్లాలని గుర్తుంచుకోండి.


**ఇతర నిషేధిత వస్తువులు.** మతపరమైన సాహిత్యం, మద్యం, అసభ్యకరమైన వీడియో క్యాసెట్లు లేదా సీడీలు మరియు ఇతర అసభ్యకరమైన సాహిత్యం ఖతార్‌లో నిషేధం. అలాంటి సామాగ్రి తీసుకెళితే శిక్షపడుతుంది.

### చేరుకున్న తరువాత

- ఓ టెలిఫోన్ కాల్ ఎలా చేయాలో మీకు తెలిసుండాలి. ఒకవేళ మిమ్మల్ని తీసుకెళ్లడానికి ఖతార్‌లోని ఎయిర్‌పోర్టుకి ఎవరూ రాకపోతే, మీరు మీ యజమానికి కాల్ చేయాలి. మీ యజమాని స్పందించకపోతే, ఇండియన్ ఎంబసీ(భారతదేశ దౌత్య కార్యాలయాని)కి కాల్ చేయండి.

## కాంట్రాక్టు

**భారతదేశాన్ని వదిలివెళ్ళేముందు, ఖతార్‌లో పనిచేసే ప్రతీ భారతీయ కార్మికుడి దగ్గర, పనికి సంబంధించిన అన్ని అవసరమైన వివరాలు, బస ఏర్పాట్లు, ప్రయోజనాలతో కూడిన ఓ కాంట్రాక్టు ఉండాలి.**



- కాంట్రాక్టు ముఖ్యమైంది ఎందుకంటే, మీ యజమాని మరియు కార్మికుడైన మీ ఇద్దరి విధులను, బాధ్యతలని పేర్కొనే చట్టపరమైన పత్రమది. మీ కాంట్రాక్టు కాపీని ఒకదాన్ని మీ కుటుంబం దగ్గర లేదా ఎవరైనా మిత్రుడి దగ్గర ఇచ్చిపెట్టండి. మీ దగ్గరా ఓ కాపీని పెట్టుకోండి.
- మీ జాబ్ ఆఫర్ లెటర్(ఉద్యోగ అవకాశ లేఖ)పై లేదా కాంట్రాక్టుపై ఇండియన్ ఎంబసీ వారి ఆమోదముద్రని పొందటం/వారితో సమీక్షింపచేయడం ఎల్లప్పుడూ మంచిది. దానిపై మీ యజమాని మరియు ఎంబసీ అధికారి సంతకం చేసి ఉండాలి. ఈ ఆమోదముద్రతో, మీకు కనీస జీతం తప్పనిసరిగా వస్తుంది.( ఈ విషయాన్ని ఇండియన్ ఎంబసీ వెబ్‌సైటుపై స్పష్టంగా పేర్కొన్నారు.)
- ఇండియన్ మినిస్ట్రీ ఆఫ్ లేబర్(భారతీయ కార్మిక మంత్రిత్వ శాఖ), ప్రయర్ లిస్ట్ ఆఫ్ ఎంప్లాయీస్(ముందస్తు-ఆమోదాన్ని పొందాల్సిన యజమానుల పట్టిక)ను కలిగి ఉంటుంది. ఆ పట్టికలో మీ యజమాని లేరని నిర్ధారించుకోండి. ఆ పట్టిక MOIA వెబ్‌సైటుపై అందుబాటులో ఉంది.(www.moia.gov.in)
- ఖతార్ చేరుకున్న తరువాత ఒరిజినల్ కాంట్రాక్టు పత్రంపై సంతకం చేయమని మిమ్మల్ని అడవచ్చు. మిమ్మల్ని కాంట్రాక్టుపై సంతకం చేయమని అడిగినప్పుడు(భారతదేశంలో లేదా ఖతార్‌లోలేదా రెండు చోట్లా), సంతకం చేసేముందు దాన్ని జాగ్రత్తగా చదివి అందులోని షరతులన్నీ అర్థంచేసుకున్నారని నిర్ధారించుకోండి. ఒకవేళ మీరు కాంట్రాక్టుని చదవలేకపోయినా లేదా అర్థం చేసుకోలేకపోయినా, కాంట్రాక్టుని సమీక్షించడానికి మీరు బాగా నమ్మే వ్యక్తి సాయాన్ని తీసుకోండి.
- ఖతార్‌లోకనుక మిమ్మల్ని రెండవ(ఒరిజినల్) కాంట్రాక్టుపై సంతకం చేయమని అడిగితే, మీరు భారతదేశంలో సంతకం పెట్టిన లేదా మీకు భారతదేశంలో సూచించిన కాంట్రాక్టులోని విషయం, షరతులు, ఇందులో కూడా అలాగే ఉన్నాయని నిర్ధారించుకోండి. ఒకవేళ ఏదైనా సందేహముంటే, ఇండియన్ ఎంబసీ సహాయాన్ని కోరండి.
- **ఒక రిక్రూట్ మెంట్ ఏజెంట్ (ఆర్ఎ) మంత్రి త్వ శాఖతో నమోదు చేసుకున్నారా లేదా / ఆర్ ఎ క్రియాశీలంగా ఉన్నారా; లేదా అనేది తెలుసుకునేందుకుభారతదేశ ప్రభుత్వం యొక్క వెబ్ సైట్ (www.moia.gov.in) మీద రిక్రూట్ మెంట్ ఏజెంట్లు (ఆర్ ఎలు) అనే సెక్షన్ కింద దయచేసి చెక్ చేయండి.**

## మీ ఉద్యోగ కాంట్రాక్టులో ఈ కింది వివరాలు ఉండాలి

- మీ పేరు, పాస్‌పోర్ట్ సంఖ్య, జాతీయత, వృత్తి, అర్హతలు, నివాస ప్రాంతం.
- మీ యజమాని పేరు, కంపెనీ చిరునామా మరియు/లేదా మీరు పనిచేసే ప్రదేశం.
- కాంట్రాక్టు ప్రారంభ తేదీ, ఉద్యోగ షరతులు మరియు నిబంధనలు.
- కాంట్రాక్టు వ్యవధి మరియు తొలిగా ఉండే ప్రొబేషన్ కాలపు వివరాలు(ఇది ఆరు నెలలని మించకూడదు).
- మీ ఉద్యోగ బాధ్యతలు, పని వేళలు, అదనంగా పనిచేయాల్సి వస్తే అదనంగా వేతనాలు.
- ఆహారం మరియు బస సౌకర్యాలను కలుపుకొని బేస్ వేతనం మరియు అలవెన్సులు.
- అదనపు కాలం పనిచేసినందుకు ఇచ్చే వేతనాన్ని చెల్లించే విధానం.
- మెడికల్ కవరేజ్ లేదా భీమాపై సమాచారం.
- వార్షిక లీవులు మరియు వర్తించే హాలిడేస్(పండగదినాలు మొ.) లేదా ఇతర లీవులు(వైద్యం కోసం లేదా గర్భం దాల్చే సమయంలో సెలవు) మరియు ఫ్లైట్ టికెట్ల నిబంధనలు.
- సర్వీసు-ముగిసే నాటి ప్రయోజనాలు.
- కాంట్రాక్టు కొనసాగింపు లేదా ముగింపు నిబంధనలు.

- **ఓ ఉద్యోగ కాంట్రాక్టు పరిమిత కాలానికి లేదా అపరిమిత కాలానికి వర్తించేదై ఉండవచ్చు** ఫిక్సెడ్-టర్మ్ కాంట్రాక్ట్ (పరిమిత కాలపు ఉద్యోగ కాంట్రాక్టు) కనీసం ఐదేళ్ళ పాటు ఉండాలి అలాగే ఒక సంవత్సరం కంటే ఎక్కువుండాలి. అదే, అన్లిమిటెడ్ కాంట్రాక్టు(అపరిమిత కాలపు కాంట్రాక్టు)కి కేవలం ప్రారంభ తేదీ మాత్రమే ఉంటుంది. చాలా మంది భారతీయులకి - సాధారణంగా రెండేళ్ళ పాటు ఉండే- పరిమిత కాలపు కాంట్రాక్టు ఉంటుంది, దీన్ని తరువాత కొనసాగించుకోవచ్చు.
- ఖతార్‌లో "ఫ్రీ వీసా" అన్నదేదీ లేదు. ప్రతీ వీసాను స్పాన్సర్ పేరుతో జారీ చేస్తారు, మీరు కచ్చితంగా ఆ స్పాన్సర్(వ్యక్తి లేదా కంపెనీ) కిందనే పనిచేయాలి. ఎలాంటి ఉల్లంఘన జరిగినా, అది భారీ జరిమానా, జైలుశిక్ష మరియు స్వదేశానికి పంపించి వేయడం లాంటి తీవ్రమైన చట్ట ప్రక్రియలకి దారితీయవచ్చు.
- మీ కనీస అవసరాలను తీర్చే బస ఏర్పాట్లను మీ యజమాని మీకు కల్పించాలి. చాలా మంది యజమానులు తమ పనివాళ్ళకు బసను ఉచితంగా ఏర్పాటు చేస్తారు. మీకు ఉచిత బస దొరుకుతుందా లేదా మీరు దాని కోసం చెల్లించాలా అన్నది తెలుసుకోవడానికి మీ కాంట్రాక్టుని చూడండి లేదా మీ యజమానిని సంప్రదించండి.
- అలాగే, చాలా మంది యజమానులు తమ పనివాళ్ళకు ఉచిత ఆహారాన్ని లేదా ఆహార ఖర్చు కింద పైకాన్ని (అలవెన్సుని) అందిస్తారు. మీకు ఉచిత ఆహారం దొరుకుతుందా లేదా మీరు దాని కోసం చెల్లించాలా అన్నది తెలుసుకోవడానికి మీ కాంట్రాక్టుని చూడండి లేదా మీ యజమానిని సంప్రదించండి.

## ఖతార్ చేరుకున్న తరువాత ఈ కింది విషయాలను తెలుసుకోండి

మీరు ఖతార్ చేరుకున్న తరువాత, మీకొక వైద్య పరీక్ష చేస్తారు. ఒకవేళ మీరు బలహీనంగా ఉన్నారని తెలినా లేదా మీరు వైద్య పరీక్షను విఫలమైనా, మిమ్మల్ని తిరిగి భారతదేశం పంపించేస్తారు.

మీ యజమాని మీ కాంట్రాక్టు కాలానికంతటికీ మీకు వైద్య భీమా చేయించాలి, మీకు ఆరోగ్య కార్డుని అందించాలి(వైద్య సేవలను అందుకోవడంలో ఇది ఉపయోగపడుతుంది).

ఖతార్‌లోకి రాగానే మీ యజమాని మీకొక రెసిడెన్స్ పర్మిట్(నివాస పరిమితి)ని అందించాలి. మీరు ఎంట్రీ వీసాతో దేశంలోకి ప్రవేశించవచ్చు, కానీ మీరు రాగానే మీ యజమాని మీ కోసం రెసిడెన్స్ పర్మిట్‌ని తీసుకోవాలి. కేవలం రెసిడెన్స్ పర్మిట్ ఉంటేనే, మీరు ఖతార్‌లో నివసించగలరు, పనిచేయగలరు. ఫ్యామిలీ లేదా డిపెండెంట్ వీసా లాంటి ఇతర వీసాలతో మీరక్కడ పనిచేయలేరు. మీ యజమాని మీకు వైద్య భీమాను చేయించిన తరువాతే, మీకు రెసిడెన్స్ పర్మిట్‌ని జారీచేస్తారు.

రెసిడెన్స్ పర్మిట్ అందుకున్న తరువాత, మీ యజమాని మీకొక ID(గుర్తింపు)కార్డుని తీసుకోవాలి. ఖతార్‌లోని మీ చట్టపరమైన హోదాకి, ఈ రెసిడెన్స్ పర్మిట్ మరియు IDలే సాక్ష్యాలు.

ఈ కింది సందర్భాలలో తప్ప, మీ యజమాని మీకు చెల్లించే వేతనాల నుండి కోత కోయడానికి వీలు లేదు:

- మీరొక వేళ అడ్వాన్సు తీసుకొని ఉంటే( ఒకసారికి, మీ జీతంలోని 10% మించి కోత కొయ్యకూడదు);
- మీరు పనిచేసే చోటు నియమాలను, నిబంధనలను అతిక్రమించినందుకు(ఇలాంటి ఒక తప్పుకి వేసే జరిమానా, నెలలో ఐదు రోజుల జీతాన్ని మించకూడదు); లేదా
- మీ తప్పు వల్ల, పరికరాలు పోయినా లేదా డ్యామేజీ అయినా లేదా పూర్తిగా పాడైపోయినా(ఇలాంటి తప్పుకి వేసే జరిమానా నెలలో ఐదు రోజుల జీతాన్ని మించకూడదు).

మొత్తం కాంట్రాక్టు అమలు కాలంలో మీ యజమాని మీ జీతాన్ని తగ్గించలేరు.

మీ యజమాని మీ జీతంలోనుండి - వైద్య భీమా ఫీజు, భీమా ప్రీమియంలు, వర్క్ పర్మిట్ ఖర్చులు మొదలైన - ఇతర కోతలేవీ విధించకూడదు.



మీ ప్రస్తుత యజమానిని మార్చుకోవడానికి కానీ లేదా మరో యజమానికి పనిచేయడానికి కానీ వీలు లేదు. మీరు కాంట్రాక్టుని ఏ యజమానితో కుదుర్చుకున్నారో(సంతకం చేసారో) ఆ యజమానికే పనిచేయాలి. మీ యజమానిని వదిలిపెట్టినరోజు నుండి మీరు ఇరెగులర్ వర్కర్ (అక్రమ కార్మికుడు) అవుతారు అలాగే మిమ్మల్ని తిరిగి భారతదేశానికి పంపించివేయచ్చు. మీకు మీ యజమానితో ఏవైనా సమస్యలు వస్తే, సహాయం కోసం ఇండియన్ ఎంబసీని లేదా ఈ బుక్లెట్ చివరన ఇచ్చిన ఇతర సంస్థలని సంప్రదించండి. మీరు ఎప్పటికప్పుడు కొత్త నియమాలు లేదా నిబంధనల గురించి తెలుసుకుంటూ ఉండాలి.

ఖతార్‌లో ట్రేడ్ యూనియన్(కార్మిక సంఘం)లో చేరడానికి కానీ లేదా స్ట్రయిక్ చేయడానికి కానీ మీకు అనుమతి లేదు.



మీరు మీ కుటుంబంతో తరచూ మాట్లాడుతూ ఉండాలి. మీ నుంచి కొద్ది రోజులు ఎలాంటి కబురు రాకపోతే, వాళ్ళు అప్రమత్తం కావాలని వారికి చెప్పండి. పనివేళలు కాని సమయాల్లో మీ కుటుంబంతో, స్నేహితులతో మాట్లాడే స్వేచ్ఛ మీకుంది. మీకు మీ ID కార్డ్ అందిన వెంటనే, మీరు మీ టెలిఫోన్ కోసం సిం కార్డుని కొనుక్కోవచ్చు.

ఖతార్‌లో చాలా భారతీయ కార్మికుల బృందాలు ఉన్నాయి. రాష్ట్రాలవారీగా కార్మిక బృందాలు ఏర్పడటం కూడా చూస్తాం. మీకు ఇష్టమైతే, ఈ కార్మిక బృందాలలో ఒకదాన్లో చేరడానికి మీరు నిర్ణయించుకోవచ్చు; వీరితో మీరు పరిచయం ఏర్పరుచుకోవాలి; మీకేవైనా సమస్యలొస్తే, వారి సాయాన్ని కోరాలి.


మీ కాంట్రాక్టు ముగిసిన తరువాత మీ స్వదేశానికి మీరు తిరిగి వెళ్ళాలి. మిమ్మల్ని పనిలోనుంచి తీసేసినా లేదా మీరు పనికి తగినవారు కాదని తేలినా, మిమ్మల్ని తిరిగి భారతదేశానికి పంపించివేస్తారు. మీరు రాజీనామా చేసినప్పుడు లేదా మిమ్మల్ని పనిలోనుంచి తీసేసినప్పుడు తప్ప, మిగితా కేసుల్లో యజమాని మీకు తిరిగి వెళ్ళడానికి ఫ్లైట్ టికెట్ అందించాలి. ఒకవేళ మీ కాంట్రాక్టులో వార్షిక సెలవులకు ఫ్లయిట్ టికెట్ ఇవ్వాలని పేర్కొంటే, మీ యజమాని మీకు టికెట్ ఇచ్చి తీరాలి.

కాంట్రాక్టు వాస్తవ సమయం ముగిసిన తరువాత, మీకు మీ యజమానికి మధ్య ఒప్పందం కుదిరితే, కాంట్రాక్టుని పొడగించుకోవచ్చు. ఒకవేళ అలా జరిగితే, మీరు మీ పాస్‌పోర్ట్, వీసా, రెసిడెన్స్ పర్మిట్, ID కార్డు మరియు వైద్య భీమా అన్నీ రెన్యూ చేయించుకొని, కొనసాగటానికి తగిన విధంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి.

ఖతార్‌ను వదిలివెళ్ళడానికి మీకు యజమాని అనుమతి అవసరం. ఈ నిబంధనను మార్చే వీలుందని ప్రకటనలు జరిగాయి కానీ, ఆ నిర్ణయాన్ని ఇంకా అమలు చేయాలి.

# వలస కార్మికుడిగా ఖతార్‌లో మీకున్న హక్కులు

**రిజిస్టర్ చేసుకున్న వలస కార్మికుడిగా(ఏ వయసైనా ఉండచ్చు), మీకు ఫిర్యాదు చేసే హక్కు అదే విధంగా మీ హక్కుల ఉల్లంఘన జరిగినా లేదా మీ యజమాని మీతో అసభ్యంగా ప్రవర్తించినా రక్షణ కోరే హక్కు మీకున్నాయి. మీరు మోసపోయినా లేదా ఎవరైనా మీతో తప్పుగా ప్రవర్తించినా మీరు ఖతార్ పౌరుడు కాకపోవడం వల్ల వివక్షకు గురయ్యారని మీరు భావించినా, మీ హక్కుల ఉల్లంఘన జరిగినట్లే. ఇటువంటి సందర్భాల్లో ఈ బుక్లెట్ వెనక వైపున ఇచ్చిన సంప్రదింపు వివరాలను చూసి, వారి సహాయాన్ని కోరండి.**
**చేసే పని ఒకటే అయినప్పుడు, ఆడ, మగ, ఇద్దరికీ సరిసమాన వేతనాలను అందుకునే హక్కుంది.**
**ఈ కింది విషయాలు వలస కార్మికుడిగా మీ హక్కులు కొన్నిటిని వివరిస్తాయి.**



- **మీ డాక్యుమెంట్లని మీ దగ్గరే ఉంచుకునే హక్కు మీకుంది.** అన్ని సమయాల్లో, మీ పాస్‌పోర్ట్, వీసా, వర్క్ పర్మిట్ మరియు ఉద్యోగ సంబంధ డాక్యుమెంట్లని మీ వద్దే ఉంచుకోండి. అదనంగా, మీ యజమాని మీకు రెసిడెన్స్ పర్మిట్ ఇవ్వాలి. తమ దగ్గర భద్రంగా పెట్టుకుంటామని చెప్పినా సరే, మీరు మీ యజమానికి లేదా రిక్రూట్మెంట్ ఏజంట్‌కి మీ ఒరిజినల్ డాక్యుమెంట్లని ఇవ్వకండి. కొత్త డాక్యుమెంట్లనిటిని జిరాక్స్ తీసి, స్వదేశంలోని మీ కుటుంబానికి(లేదా స్నేహితుడికి) కొన్ని కాపీలు పంపించాలి. అలాగే మీ వద్ద ఓ కాపీని ఉంచుకోవాలి.



- **కాంట్రాక్టులో ఉన్న జీతం మరియు ఇతర సౌకర్యాలను పొందే హక్కు మీకుంది అలాగే వాటిని పొందటానికి మీరు డిమాండ్ చేయవచ్చు.** కాంట్రాక్టులో లేని పని మీకిచ్చినప్పుడు మీరు దాన్ని తిరస్కరించవచ్చు.
- **ప్రతీ నెలా ఓ పనిదినాన మీ జీతాన్ని అందుకునే హక్కు మీకుంది.** మీ వేతనాలను స్థానిక కరెన్సీ(రియాల్)లో చెల్లించాలి అలాగే మీ వేతనాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేయాలి.
- **ఒకవేళ మీరు అరెస్టయినా లేదా ఉద్యోగాన్ని వదిలిపెట్టినా లేదా మిమ్మల్ని పనిలో నుండి తీసేసినా, మీరు చేసిన పనికి వేతనాన్ని అందుకునే హక్కు మీకుంది.** ఎట్టి పరిస్థితిల్లోనూ మీ యజమాని మీకు వేతనాల చెల్లింపుని నిలపడానికి వీలు లేదు.



- **ఒక సంవత్సరం పాటు నిరంతర సర్వీసుని పూర్తిచేసిన తరువాత, పైడ్ యాన్యువల్ లీవ్(చెల్లింపుతో కూడిన వార్షిక సెలవు)ను అందుకునే హక్కు మీకుంది.** ఒక సంవత్సరం కన్నా ఎక్కువ, ఐదు సంవత్సరాల కన్నా తక్కువ మీరు పని చేసుంటే మీకు మూడు వారాలు చెల్లించాలి; మీరు ఐదేళ్ళ కంటే ఎక్కువ పనిచేసుంటే, మీకు నాలుగు వారాలు చెల్లించాలి. మీరు వాడుకోని సెలవు రోజులకి చెల్లింపుని అందుకునే హక్కు మీకుంది.

- **మెడికల్ లీవ్ (వైద్య సెలవు)ని తీసుకునే హక్కు మీకుంది.** కానీ మీరు డాక్టరు దగ్గరి నుండి వైద్య సర్టిఫికేటుని పొందాలి అలాగే హాజరు కాని రెండు రోజుల లోపు మీరు యజమానికి విషయాన్ని తెలియజేయాలి. ఎంపిక చేసిన ఆసుపత్రులు మరియు క్లినిక్‌లలో, మీరు మీ హెల్త్ కార్డ్ తగ్గింపుని, ఇతర సదుపాయాల్ని పొందవచ్చు. కొన్ని రకాల చికిత్సలు మీకు ఉచితంగా చేస్తారు లేదా ఒక్కోసారి నామమాత్రపు రుసుమును వసూలు చేస్తారు.



- ఒకవేళ ఏదైనా అత్యవసర పరిస్థితి వల్ల **మీరు ఆసుపత్రి పాలైతే,** భారత ప్రవాసీయుల భీమా పథకం ద్వారా (ప్రవాసీ భారతీయ భీమా యోజన)**75,000 రూపాయలను(INR) అందుకునే హక్కు మీకుంది.**



- **జబ్బు చేసిన కాలానికి వేతనాన్ని అందుకునే హక్కు మీకుంది.** మీ మెడికల్ రిపోర్ట్ (వైద్య నివేదిక) ఆధారంగా, మీకు ప్రతి సంవత్సరం పూర్తి చెల్లింపుతో గరిష్టంగా 2 వారాలు; సగం చెల్లింపుతో 4 వారాలు; చెల్లింపు లేకుండా తదుపరి రోజులు సిక్ లీవు(జబ్బు సెలవు)ని పొందే హక్కు మీకుంది. జబ్బు సెలవు తీసుకున్న కనీసం మూడు నెలల తరువాత మాత్రమే చెల్లింపుతో కూడిన మరో జబ్బు సెలవుని మీరు తీసుకోవచ్చు.

- **మీ విశ్రాంతి సమయం(ఫ్రీ టైం)లో పనిప్రదేశం నుండి బయటికి వెళ్ళే హక్కు మీకుంది.** అన్ని సమయాలలో మీరు మీ ID కార్డుని దగ్గరపెట్టుకోవాలి. పోలీసులు మిమ్మల్ని ఆపి, దాన్ని చూపించమని అడగచ్చు.



- **స్వేచ్ఛగా తిరిగే హక్కు మీకుంది.** మీ కదలికలను మీ యజమాని నియంత్రించకూడదు. మీ గదికి తాళం వేసే హక్కు మీ యజమానికి లేదు. మీ గదికి లోపల నుండి తాళం వేసుకునే హక్కు మీకుంది.

- **ప్రతీ వారం ఓ సెలవు దినాన్ని పొందే హక్కు మీకుంది.** ఖతార్‌లో ప్రతీ శుక్రవారం సెలవుదినం. మీరు శుక్రవారం రోజు పనిచేయడానికి ఒప్పుకుంటే, మీకు సాధారణ వేతనం మరియు కనీసం 50% వేతనాన్ని అదనంగా చెల్లించాలి. వరుసపెట్టి రెండు శుక్రవారాలు మీతో పనిచేయించకూడదు.

- **ఖతార్ అధికారిక సెలవుదినాల్లో, పూర్తి చెల్లింపుతో పనిచేసే హక్కు మీకుంది.** ఖతార్‌లో ప్రతీ సంవత్సరం 10 అధికారిక సెలవులున్నాయి. మీరు అధికారిక సెలవుదినాన పనిచేయడానికి ఒప్పుకుంటే, మీ యజమాని మీకు సాధారణ వేతనాన్ని మరియు అదనంగా(ఎక్స్‌ట్రాగా) కనీస వేతనంలో 50% చెల్లించాలి.




- **పనిగంటలలో రోజుకి కనీసం గంట సేపు విశ్రాంతి సమయాన్ని తీసుకునే హక్కు మీకుంది.** మీరు పని మొదలుపెట్టిన 5 గంటలలోపే మీకు విశ్రాంతి సమయాన్ని ఇవ్వాలి. విశ్రాంతి సమయాన్ని పనిగంటలుగా లెక్కించరు.

- **అదనపు పనిగంటలు నిరాకరించే హక్కు మీకుంది.** పనిరోజు అంటే 8 గంటలు, పనివారం అంటే 48 గంటలు. మీరు మామూలు పని గంటల కంటే ఎక్కువ సమయం(ఓవర్టయిం) పనిచేయడానికి ఒప్పుకుంటే, మీ యజమాని మీకు అదనంగా చెల్లించాలి(సాధారణ పని గంటల చెల్లింపు మరియు అదనంగా కనీస వేతనంలో 25%; మీరు రాత్రి 9 గంటల నుండి ఉదయం 6 గంటల మధ్యలో ఓవర్టయిం చేస్తే, మీకు సాధారణ పని గంటల చెల్లింపుతో పాటి, అదనంగా కనీస వేతనంలో 50% ఇవ్వాలి). అయితే, ఈ నియమం షిఫ్టులలో పనిచేసే కార్మికులకి వర్తించదు. రమదాన్/రంజాన్ సమయంలో, సాధారణ పని గంటలనుండి రెండు గంటలు తగ్గిస్తారు.



**మీరు ఇంటిపని కార్మికుడైతే, కింద వివరించిన కొన్ని హక్కులు మీకు వర్తించకపోవచ్చు. వీటిని మీరు మీ యజమానితో ముందే మాట్లాడి కుదుర్చుకోవాలి. ఇంటిపని, కార్మిక చట్టం పరిధిలోకి రాకపోయినా, పనిలోనుండి తీసే ముందుగా ఇవ్వాల్సిన నోటీసు, మీకు రావాల్సిన వేతనాల్ని పొందటం, మీ వేతనాన్ని బ్యాంకు ఖాతాలో జమచేయటం, ఉండడానికి చోటు, వేధింపుల నుండి రక్షణ అందుకునే హక్కులు మీకున్నాయి.**

## మీ హక్కులని ఎలా కాపాడుకోవాలి



- మీ ఉద్యోగ నియమాలను, నిబంధనలను మీ యజమాని ఉల్లంఘిస్తే, మీరు మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ సోషల్ అఫైర్స్ (కార్మిక మరియు సామాజిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ)తో, ముఖ్యంగా లేబర్ డిపార్ట్ మెంట్(కార్మిక విభాగం)తో మీరు మీ ఫిర్యాదుని దాఖలు చేయచ్చు. ఉదాహరణకి, మీ యజమాని మీకు వేతనాలను ఆలస్యంగా చెల్లించినా లేదా చెల్లించకపోయినా, మీ వేతానాలనుండి తప్పుగా కోత కోసినా, అదనపు చెల్లింపుని ఇవ్వకుండా అదనపు గంటలు పనిచేయించినా, కాంట్రాక్టు ప్రకారం మీకు రావాల్సిన లీవు(సెలవు)ని నిరాకరించినా, మీరు ఫిర్యాదు చేయచ్చు. మీ యజమాని మిమ్మల్ని శారీరకంగా, లైంగికంగా హింసించినా కూడా మీరు ఫిర్యాదు చేయచ్చు.
- ఒకవేళ కార్మిక మరియు సామాజిక వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేయడంలో మీకు ఇబ్బంది తలెత్తితే, మీరు ఇండియన్ ఎంబసీని లేదా ఖతార్లోని ఇతర సంస్థల సహాయాన్ని తీసుకోవచ్చు.ఇలాంటి సందర్భాల్లో సంప్రదించాల్సిన వారి కోసం, ఈ బుక్లెట్ వెనకవైపు చూడండి.
- ఓ ఇంటిపని కార్మికుడిగా, మీరేదైనా ఇబ్బందిని ఎదుర్కొంటే, మీరు ఇండియన్ ఎంబసీని లేదా పోలీసుల సహాయాన్ని తీసుకోండి, ఎందుకంటే లేబర్ లా(కార్మిక చట్టం) కింద ఇంటిపని కార్మికులకి రక్షణ లేదు. ఆ రకంగా, ఇంటిపని కార్మికులకి తమ సేవలను అందించే అధికారం కార్మిక విభాగానికి లేదు.
- ఖాతర్లోకి చేరిన తరువాత మీ యజమాని వచ్చి మిమ్మల్ని కలవకపోయినా, ఉద్యోగ కాంట్రాక్టులో ఏదైనా పెద్ద మార్పు ఏర్పడినా లేదా మీ వైపు నుండి తప్పేమీ లేకుండానే మీ ఉద్యోగ కాలం ముందే ముగిసిపోయినా, ప్రవాసీ భారతీయ భీమా యోజన కింద, మీకు ఒకవైపు ఎకానమీ తరగతి ఫ్లైట్ ఖర్చులను చెల్లిస్తారు.
- మీ యజమాని మిమ్మల్ని తప్పుగా పనిలో నుంచి తీసేసారని మీకనిపిస్తే, బర్తరఫ్ నోటీసుని వెనక్కి తీసుకోమని కార్మిక విభాగానికి అప్పీలు చేసే హక్కు మీకుంది. మీరు చేసిన పొరపాటు వల్ల యజమానికి తీవ్రంగా నష్టం జరగటం, పదే పదే మీరు యజమాని ఆదేశాలను ఖాతరు చేయకపోవడం, ఇతర క్రమశిక్షణా సమస్యలు లేదా ఎలాంటి నోటీసు లేకుండా వరుసగా ఏడు రోజులు పనికి గైర్హాజరు అవ్వడం - లాంటి తీవ్రమైన కారణాల కోసమే మీ యజమాని మిమ్మల్ని బర్తరఫ్ చేయచ్చు.
- మీరు పనిచేసే ప్రదేశపు నియమాలను, నిబంధనలను ఉల్లఘించినట్టు మీపై ఆరోపణలు మోపితే, ఆ ఉల్లంఘనలకు సంబంధించిన లిఖిత నోటీసుని అందుకునే హక్కు మీకుంది. మిమ్మల్ని మీరు సమర్థించుకునే అవకాశమూ మీకుంది. జరిమానాపై మీరు ఏడు రోజులలో యజమానికి అప్పీలు చేసుకోవచ్చు; ఒకవేళ పరిష్కారం కాకపోతే, మీరు అప్పీలు తిరస్కరించిన ఏడు రోజులలో లేబర్ డిపార్ట్ మెంట్( కార్మిక విభాగాని)కి అప్పీలు చేసుకోవచ్చు. కార్మిక విభాగానిదే తుది నిర్ణయం.

- మీరు మీ యజమాని యంత్ర సామాగ్రిని లేదా పరికరాలని పాడుచేసిన సందర్భంలో, మిమ్మల్ని కట్టమన్న పరిహారం న్యాయంగా లేకపోతే, మీకు నోటీసు అందిన ఏడు రోజులలోపు మీరు కార్మిక శాఖకు అప్పీలు చేసుకోవచ్చు.

- మీరు లేబర్ కేసు దాఖలు చేసిన తరువాత మీ వర్క్ పర్మిట్ రద్దైతే, మీరు మినిస్ట్రీ ఆఫ్ ఇంటీరియర్(అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ)కింద ఉన్న హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్ (మానవ హక్కుల విభాగం) లేదా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ(జాతీయ మానవ హక్కుల కమిటీ)కి తాత్కాలిక వీసా కోసం దాఖలు చేసుకోవచ్చు. తాత్కాలిక వీసా మీకు దేశంలో 180 రోజుల వరకూ ఉండేందుకు వీలుకల్పిస్తుంది.

- పనిప్రదేశంలో గాయమైనప్పుడు లేదా వృత్తికి సంబంధించిన జబ్బు చేసినప్పుడు, దానిపై వచ్చిన వైద్య నివేదికతో, ముఖ్యంగా చికిత్సా కాలంతో, మళ్ళీ పని ప్రారంభించడానికి మీ సమర్థత లేదా అసమర్థత ఎంతమేరకు ఉందన్న దాంతో, మీరు సంతృప్తి చెందకపోతే, మీరు కేసుని సంబంధిత అధికారికి/సంస్థకి అప్పీలు చేసుకోవచ్చు. ఈ విషయమై ఇండియన్ ఎంబసీ సహాయాన్ని తీసుకోండి.



- వలస కార్మికుల ఫోన్ నెంబర్ తదితర వివరాలను రిజిస్టర్ చేసుకోవడానికి, ఖతార్‌లో ఉన్న ఇండియన్ ఎంబసీకి ఓ వెబ్‌సైటు ఉంది. www.indianembassyqatar.org/ కి వెళ్లి, మీ వివరాలను రిజిస్టర్ చేసుకోండి.

- **భారతదేశంలో మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నల్ అఫైర్స్** విదేశాలలో ఉద్యోగానికి సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులని మినిస్ట్రీ ఆఫ్ ఓవర్సీస్ ఇండియన్ అఫైర్స్(ప్రవాస భారతీయుల మంత్రిత్వ శాఖ) వద్ద చేయచ్చు. మీ కాంట్రాక్టులో పేర్కొన్న విధంగా కాకుండా మిమ్మల్ని మరో ఉద్యోగానికి పంపినా, లేదా మీరు చేసుకున్న ఒప్పందానికి పని షరతులు విరుద్ధంగా ఉన్నా, లేదా మీరు ఏజంటుకి డబ్బు చెల్లించినప్పటికీ మిమ్మల్ని విదేశానికి పంపకపోయినా, మీరు, మీ కుటుంబం లేదా మీ స్నేహితుడు, ప్రవాస భారతీయుల మంత్రిత్వ శాఖతో మీకు సంబంధించిన ఫిర్యాదుని చేయచ్చు. మీరు విదేశాల్లో ఉన్నా కూడా మీరు ఫిర్యాదులను చేయచ్చు. మీరు ఫిర్యాదు చేయడానికి భారత ప్రభుత్వ **టోల్ ఫ్రీ నెంబర్**: 1-800-11-3090 (MTNL/BSNL కోసం)కి లేదా **హాట్ లైన్ నెంబర్** : 00-91-11-4-050-3090 కూడా కాల్ చేయవచ్చు. ఈ సేవ 11 భాషలలో లభ్యమవుతోంది.

- ఒకవేళ మీరు ఖతార్‌లో ఇరుక్కుపోయినా లేదా భారతదేశానికి తిరిగి వెళ్ళలేని పరిస్థితి ఉన్నా, రక్షణ కోసం, తిరిగి స్వదేశం వెళ్ళడం కోసం మీరు ఇండియన్ ఎంబసీ సహాయాన్ని తీసుకోవచ్చు. మీరు ఇంటిపని కార్మికుడు/కార్మికురాలైతే, మీకు ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్(భారత సమాజ సంక్షేమ నిధి) ద్వారా ఉండటానికి చోటు, ఆహారం లభించవచ్చు. ఈ నిధి అత్యవసర వైద్య రక్షణ, న్యాయపరమైన మద్దతు, ఫ్లైట్ ఖర్చులకి ఆర్థిక మద్దతుని అందిస్తుంది. ఒకవేళ ఎవరైనా కార్మికుడు మృతి చెందితే విమానంలో తీసుకురావడానికి లేదా మృతిచెందిన కార్మికుడిని విదేశంలో దహనం/ఖననం చేయడానికి, ఒకవేళ స్పాన్సర్ చెల్లించలేకపోతే లేదా చెల్లించడానికి నిరాకరిస్తే(కాంట్రాక్టులో అలా అని ఉంటే) అలాగే కుటుంబం ఆ ఖర్చుని భరించే స్థితిలో లేకపోతే, ఈ నిధిని ఉపయోగించవచ్చు.

## వలస కార్మికుడిగా కువైట్ లో మీ బాధ్యతలు

- మీకు పనిలో ఏవైనా సమస్యలు ఎదురైతే, మొదట మీ కుటుంబంతోనో, స్నేహితుడితోనో, మీ యజమానితోనో లేదా రిక్రూట్మెంట్ ఏజన్సీతోనో మాట్లాడండి. ఒకవేళ ఆ సమస్య పరిష్కారం కాకపోతే, సహాయం కోసం మీరు ఇండియన్ ఎంబసీలోని కార్మిక మరియు సాంఘిక సంక్షేమ అధికారి(లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్)ని కానీ, ఖతార్ కార్మిక మరియు సామాజిక వ్యవహారాల శాఖని కానీ లేదా ఈ బుక్లెట్ వెనుక ఇచ్చిన ప్రవాస సంస్థలని కానీ సంప్రదించవచ్చు.
- (వ్యక్తిగత కారణాలకి లేదా పండగలకి కానీ) మీరు పని నుండి సెలవు తీసుకోవాలనుకుంటే, మీ యజామనికి ముందుగానే సమాచారమివ్వండి. మీ యజమానికి చెప్పకుండా సెలవుని కొనసాగించడం మీ కాంట్రాక్టు ముగింపుకి కారణమవ్వచ్చు.
- మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి. ఒకవేళ మీకు జబ్బుచేసి పనికి వెళ్ళలేకపోతే, చెకప్ కు వెళ్లి విశ్రాంతి తీసుకోండి. కానీ మీ యజమానికి లేదా సూపర్వైజర్‌కి వీలైనంత త్వరగా సమాచారమిచ్చి, చెకప్ తరువాత మెడికల్ సర్టిఫికేట్(రిపోర్టు)ని తప్పక జాగ్రత్త పరచండి.
- ఉష్ణోగ్రతల్లో తీవ్రమైన మార్పులకు, అంటే విపరీతమైన వేడికి గురై, వెంటవెంటనే విపరీతమైన చల్లదనానికి గురైతే గుండెనొప్పితో చనిపోతారు. మీరొక వేళ బయటిప్రదేశాల్లో పనిచేస్తే, మీ గదికి వచ్చిన వెంటనే, ఏసీ( ఎయిర్ కండీషనర్)ని చాలా ఎక్కువగా పెట్టుకోకండి.



- HIV మరియు ఇతర లైంగిక వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి.
- నిషిద్ధ డ్రగ్స్‌ని కానీ లేదా మద్యాన్ని కానీ తీసుకోకండి; అలాగే జూదంలో కానీ రాజకీయ కార్యక్రమాల్లో కానీ పాల్గొనకండి. ఖతార్‌లో ఈ కార్యకలాపాలను నిషేధించారు, అలాగే చట్టవ్యతిరేకమైనవిగా పరిగణిస్తారు.
- మీ పనిప్రదేశంలోని నియమాలను, నిబంధనలను మీరు పాటించాలి. పనిచేసే చోట నియమాలను సాధారణంగా అందరికీ తెలిసేవిధంగా పెడతారు.
- ట్రాఫిక్ నియమాలతో సహా మీరు ఖతార్‌లోని మౌలిక నిబంధనలను, చట్టాలను గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ఉదాహరణకి, రోడ్డు దాటడానికి మీరెప్పుడూ జీబ్రా క్రాసింగ్ లేదా ఓవర్‌హెడ్ బ్రిడ్జినే ఉపయోగించాలి.

- ఖతార్ సంస్కృతిని, మతాన్ని మీరు గౌరవించాలి, మతం గురించి ఎప్పుడూ తప్పుగా మాట్లాడకూడదు. రమదాన్/రంజాన్ సందర్భంగా ముస్లిములు నెలపాటు ఉపవాసం/ఒక్కపొద్దుని పాటిస్తారు. ఈ సమయంలో పగటిపూట బహిరంగ ప్రదేశాల్లో తినడం కానీ, (నీళ్ళని కూడా) తాగడం కానీ లేదా పొగతాగటం కానీ చేయకూడదు.
- మీరు కనుక అరబిక్ భాషను నేర్చుకోగలిగితే, అది మీకు ఎంతో ఉపయోగపడుతుంది.
- మీరు స్త్రీలతో చాలా గౌరవంగా ప్రవర్తించాలి. వారిని ఏ సమయంలో కూడా ఇబ్బంది పెట్టడం కానీ, చొంగ కార్చడం కానీ, అదేపనిగా చూడటం కానీ చేయకూడదు.
- పాస్‌పోర్ట్, రెసిడెన్స్ పర్మిట్, ID కార్డ్ లాంటి మీ డాక్యుమెంట్ల యొక్క ముగింపు తేదీలను(ఎక్స్‌పయిరీ డేట్స్) మీరు ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. మీ పాస్‌పోర్టుని రెన్యూ చేయించుకోవడానికి, ఇండియన్ ఎంబసీకి వెళ్ళండి; మిగిలిన డాక్యుమెంట్ల కోసం, వాటి ముగింపు తేదీకి చాలా ముందుగానే మీ యజమానికి సమాచారమివ్వండి.
- ఓ బ్యాంకు ద్వారా లేదా డబ్బుని బదిలీ చేసే ఇంటర్నేషనల్ మనీ ఎక్స్‌ప్రెస్(IME), వెస్టర్న్ యూనియన్ మరియు మనీగ్రామ్ లాంటి కంపెనీల ద్వారా మీరు మీ డబ్బుని తిరిగి పంపించవచ్చు. *హుండీ* వ్యవస్థ ద్వారా లేదా మీరు పూర్తిగా విశ్వసించలేని వ్యక్తి ద్వారా మీరు డబ్బుని పంపించడం సురక్షితం కాదు.
- మీ సంపాదించిన డబ్బుని మీరు నేరుగా మీ ఖాతాలోనో లేదా మీ కుటుంబ ఖాతాలోనో జమ చేయవచ్చు. మీరు తిరిగి వెళ్ళినప్పుడు అది మీకు ఉపయోగపడుతుంది.

## మీ హోదాని తెలుసుకోండి

### నేను చట్టబద్ధమైన వలస కార్మికుడినా?



ఒక సక్రమ వలస కార్మికుడికి పాస్‌పోర్ట్, వీసా మరియు వర్క్ పర్మిట్ ఉండాలి. ఇండియాలో ఉండే లైసెన్స్ పొందిన రిక్రూట్మెంట్ ఏజన్సీ ద్వారా లేదా మీ అంతట మీరే అవసరమైన అన్ని చట్టబద్ధమైన ప్రక్రియలను పూర్తి చేయడం ద్వారా ఖతార్‌లో ప్రవేశించగానే మీరు వీటిని అందుకోవచ్చు. మీ దగ్గర ఈ డాక్యుమెంట్లు లేకపోతే, ప్రభుత్వం మిమ్మల్ని అక్రమ(ఇరెగులర్) కార్మికుడిగా భావిస్తుంది; అప్పుడు మీరు ఖతార్‌లో పనిచేయడం చట్టవ్యతిరేకమవుతుంది. ఏదైనా సందేహముంటే, సహాయం కోసం ఈ బుక్లెట్ చివరన ఇచ్చిన బృందాలలో ఒకదాన్ని సంప్రదించండి.

మీ కాంట్రాక్టు కాలం పూర్తయినా, మిమ్మల్ని బర్తరఫ్ చేసినా లేదా దేశంలోకి అడుగుపెట్టిన తరువాత మీరు వైద్య సర్టిఫికేటుని అందుకోలేకపోయినా, మిమ్మల్ని తిరిగి భారతదేశానికి పంపించివేస్తారు.

## ఓ సక్రమ వలస కార్మికుడిగా మీ హక్కులు

- **ఖతార్‌లో ఎక్కడికైనా ప్రయాణించే హక్కు మీకుంది.** అయితే, మీరు ప్రయాణించాలని అనుకున్నప్పుడు మీ యజమానికి తెలపడం మంచిది అలాగే ID కార్డుని ఎప్పుడూ మీ వద్దే ఉంచుకోండి.



- **సెలవుపై లేదా మీ వీసా గడువు ముగిసిన తరువాత ఖతార్‌ను వదిలి వెళ్ళేటప్పుడు, మీ పాస్‌పోర్ట్‌లో ఎగ్జిట్ మరియు రీ-ఎంట్రీ స్టాంప్ ఉండాలి** అలాగే మీ యజమాని నుండి పర్మీషన్ లెటర్(అనుమతి ఉత్తరం) ఉండాలి.

- **పనిచేసేటప్పుడు తగిలే గాయాలు మరియు వృత్తికి సంబంధించిన జబ్బులని పరిగణలోకి తీసుకునే ఓ భీమా కవరేజీని, మీ యజమాని, మీకు భీమా కంపెనీ ద్వారా ఏర్పాటు చేయాలి.** ఒకవేళ పనిలో ఉన్నప్పుడు కానీ, లేదా పని నుండి వస్తున్నప్పుడు లేదా వెళుతున్నప్పుడు కానీ, ప్రమాదం జరిగినా లేదా పనివల్ల సంక్రమించిన జబ్బుకు కూడా, మీకు చికిత్స పొందే హుక్కుంది. అన్ని ఖర్చులు మీ యజమానే భరించాలి.

- **విదేశాల్లో ఉంటూ శాశ్వత వైకల్యం పొందే లేదా చనిపోయే  కార్మికులకి, ప్రవాస భారతీయ భీమా పథకం కింద పరిహారం లభిస్తుంది (PBBY).** అంగవైకల్యానికి దాని తీవ్రతను బట్టి పరిహారం ఉంటుంది. అయితే కార్మికుడు/కార్మికురాలు తనకు తానే బలవంతంగా గాయాన్ని కలిగించుకుంటే, అలాంటి కేసులలో అతనికి/ఆమెకు ఎలాంటి భీమా చెల్లించబడదు.

- **ఒక వేళ గాయమైతే, యజమాని వెనువెంటనే పోలీసులకి తెలియజేయాలి.** మీరు కూడా ఈ సంఘటనపై పోలీసులకి సమాచారమివ్వచ్చు. అదే సమాచారాన్ని కార్మిక విభాగానికి కూడా తెలియచేయాలి.

- **ఒకవేళ మీరు పనికి-సంబంధించిన గాయం లేదా మీ పనివల్ల సంక్రమించే జబ్బుతో బాధపడుతోంటే, డాక్టర్ సూచించిన మొత్తం చికిత్సా కాలానికంతటికీ వేతనాన్ని అందుకునే హక్కు మీకుంది.** అయితే, మొదటి ఆరు నెలల తరువాత, తరువాతి ఆరు నెలలకు లేదా పూర్తిగా కోలుకునేంతవరకూ లేదా వైకల్యం నిరూపితమయ్యేంతవరకూ – వీటన్నిటిలో ఏది ముందుగా జరిగితే అంతవరకూ - మీకు కేవలం సగం వేతనాలు మాత్రమే అందుతాయి. ప్రవాస భారతీయ భీమా పథకం(PBBY) కింద ఆసుపత్రి పాలైనందుకు రూ.75,000 (INR) అందుకునే హక్కు మీకుంది.

- **మీరు పనిలో ఉండగా శాశ్వత వైకల్యం లేదా మరణం సంభవిస్తే, మీకు లేదా మీ వారసుడికి/రాలికి కనీసం రూ.10 లక్షలు(INR) అందుకునే హక్కు ఉంది.** అయితే ఇందుకు మీరు భారతదేశంలో PBBY భీమా పథకంలో వలస కార్మికుల సంరక్షక కార్యాలయం(ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్)లో నమోదు చేసుకొని ఉండాలి.

## కార్మిక తగాదాలు



- వేతనాలు చెల్లించకపోవడం, సెలవులు, సర్వీసు ముగింపు కాలంలో అందే ప్రయోజనాలు లేదా పనికి-సంబంధించిన ఇతర విషయాలలో మీకు తగాదా జరిగితే, మీరు ఇండియన్ ఎంబసీకి చెందిన లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్ వింగ్‌ని( కార్మిక మరియు సాంఘిక సంక్షేమ విభాగాన్ని ) సంప్రదించి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు.

  ఎలాంటి ట్రేడ్ యూనియన్(కార్మిక సంఘం)లోనైనా చేరే హక్కు, పనికి సంబంధించిన తగాదాలో మీ తరపున ట్రేడ్ యూనియన్ నిలబడే హక్కు మీకు లేవు. ఎలాంటి పని సంబంధిత తగాదా కోసమైనా, మీరు కార్మిక విభాగాన్ని సంప్రదించాలి.


## మిమ్మల్ని పోలీసులు ఆపినా లేదా అరెస్టు చేసినా

- ఒకవేళ చెక్ చెయ్యడానికి పోలీసులు మిమ్మల్ని ఉన్నట్టుండి ఆపితే, మీ పేరు, చిరునామా, ఇతర వివరాలను ఇవ్వండి, అడిగితే మీ ID కార్డుని చూపించండి.
- మీ జేబుల్లోకి లేదా బ్యాగుల్లోకి పోలీసు అధికారిని చేతులు పెట్టడానికి అనుమతించకండి. ఒకవేళ మీ వస్తువులని వెతకమని ఆదేశిస్తే, మీకై మీరే అధికారి ముందు వాటి పేరు చెప్తూ వస్తువులని ఒకదాని తరువాత ఒకటి బయటికి తీసి చూపించండి. మీ జేబులు, బ్యాగులు ఖాళీ అయిన తరువాత బ్యాగు లోపలి భాగాన్ని తిరగేసి చూపించండి.
- మహిళా కార్మికుల శరీరాన్ని తాకుతూ వెతకటం చెయ్యాల్సి వస్తే, కేవలం మహిళా అధికారి మాత్రమే ఆ పనిచేయాలి. మీ గౌరవానికి భంగం కలగకుండా, మీ ప్రైవేట్ భాగాల్ని తగలకుండా అధికారి ఆ పని చేయాల్సి ఉంటుంది.
- (దొంగతనం, హత్య లేదా డ్రగ్స్ అమ్మడం వంటి) నేరాలు చేసారన్న అనుమానంతో లేదా ప్రవాస నిబంధనలను(గడువుని మించి ఉండటం, చట్టవిరుద్ధంగా ప్రవేశించటం మొదలైనవి) ఉల్లంఘించినందుకు, లేదా మీ దగ్గర ID కార్డు లేనందుకు, పోలీసులు మిమ్మల్ని అరెస్టు చేయచ్చు. ఇస్లామిక్(షరియా) చట్టం కింద చట్టవ్యతిరేకమైన మరియు శిక్షార్హమైన ఇతర కార్యకలాపాలకి కూడా మిమ్మల్ని అరెస్టు చేయవచ్చు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం లేదా మద్యానికి సంబంధించిన ఇతరత్రా నేరాలు, స్వలింగ సంపర్కం, బహిరంగ ప్రదేశాల్లో ఆడ మగ సాన్నిహిత్యంగా ఉండటం లేదా ఓ వ్యక్తి మతాన్ని మార్చడానికి ప్రయత్నించడం లాంటివి దీనికిందికి వస్తాయి.
- మిమ్మల్ని ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో అడగండి, కానీ అరెస్టుని అడ్డుకోకండి. మీరొక వేళ అరెస్టయితే, సహాయం కోసం ఇండియన్ ఎంబసీని సంప్రదించే హక్కు మీకుంది. మీరు సాయం కోసం మీ యజమానిని, బంధువుని, స్నేహితున్ని, న్యాయవాదిని లేదా ఇతర వ్యక్తులని లేదా సంస్థలని సంప్రదించవచ్చు.
- మీకు అర్థం కాని డాక్యుమెంట్లపై సంతకం చేయడం కానీ లేదా అర్థం కాని విషయాన్ని ఒప్పుకోవడం కానీ చేయకండి. మీపై వేసిన అభియోగాలను, శిక్షలను అర్థం చేసుకోవడానికి సమయం తీసుకోండి.

## మిమ్మల్ని కోర్టుకి తీసుకు వెళితే

- మిమ్మల్ని వారెంట్ లేకుండా అరెస్ట్ చేస్తే, మీ కోర్టు కేసు నెంబర్‌ని, మీ చార్జిషీటు కాపీని అడిగి తీసుకోండి. మీపై మోపిన నేరాలను/అభియోగాలను తెలుసుకునే హక్కు మీకుంది.
- న్యాయమైన విచారణను పొందే హక్కు మీకుంది. ఒకవేళ నేరం చేసినట్లు మీపై అభియోగం మోపితే, ప్రతివాదం చేసి మిమ్మల్ని కాపాడుకునే హక్కు మీకుంది. మీ తరపున ఓ న్యాయవాదిని నియమించుకునే హక్కు మీకుంది. న్యాయవాది లేదా సహాయం కోసం ఇండియన్ ఎంబసీని అడగండి. ఖతార్‌లోని కోర్టు వ్యవహారాలు అరబిక్ భాషలో నిర్వహిస్తారు. అనువాదకుడి కోసం అడగండి.
- మీపై వేసిన అభియోగాలను, శిక్షలను/పెనాల్టీని అర్థం చేసుకోవడానికి సమయం తీసుకోండి.
- మీపై వేసిన అభియోగాలు మీకర్థం కాకపోతే, క్షమించమని వేడుకోవద్దు.

## అరెస్టు తరువాత, బంధీగా ఉన్న సమయంలో మీ హక్కులు తెలుసుకోండి



- మిమ్మల్ని నిర్బంధించినా లేదా అరెస్ట్ చేసినా, మిమ్మల్ని ప్రశ్నలు వేసి వాంగ్మూలం తీసుకుంటారు. మీరు వాంగ్మూలం ఇవ్వాలని నిర్ణయించుకుంటే, మిమ్మల్ని ప్రశ్నిస్తోన్న పోలీసు అధికారి పేరును, హోదాను రాసిపెట్టుకోండి.
- ముఖ్యంగా మీ పక్కన ఎలాంటి న్యాయవాది లేకపోతే, మీరు పోలీసులకి కచ్చితంగా వాంగ్మూలం ఇవ్వాల్సిన పనిలేదు.
- మీరు కేవలం మీ పూర్తి పేరు, వయసు, చిరునామా మరియు వృత్తి వివరాలను మాత్రమే ఇవ్వాల్సి ఉంది.
- ఒకవేళ మీపై అభియోగం మోపితే, మీరు పోలీసులకి ఇచ్చిన సమాచారం కోర్టులో మీకు వ్యతిరేకమైన సాక్ష్యంగా ఉపయోగించే అవకాశముంది.
- మీ న్యాయవాది వచ్చేంతవరకూ, మీరు నిశ్శబ్దంగా ఉండే హక్కు మీకుంది.
- మీ కుటుంబాన్ని, స్నేహితున్ని, న్యాయవాదిని లేదా ఇండియన్ ఎంబసీని లేదా కాన్సులేట్ ని సంప్రదించే హక్కు మీకుంది.


## స్త్రీ వలస కార్మికులకి ప్రత్యేక సూచనలు

- ఒకేపనికి ఇచ్చే వేతనంలో ఆడ మగ వివక్షత పాటించకూడదు. వలస కార్మికులకి ఇచ్చే వేతనమే మీరూ పొందే హక్కు మీకుంది.
- ప్రత్యేకించి ఇంటిపని చేసే ఆడవారు, వేధింపులకి గురయ్యే అవకాశముంది. ఇండియన్ ఎంబసీ ఫోన్ నెంబర్ మీ దగ్గర ఉంచుకొని, సమస్య తలెత్తితే వెంటనే ఎంబసీకి ఫోన్ చేసి సహాయం కోరాలి..
- ఒకవేళ మీ యజమానిని విడిచిపెట్టాల్సినంత సమస్య మీకు ఎదురైతే, మీరు తాత్కాలికంగా ఖాతార్‌లోని ఇండియన్ ఎంబసీ(భారతదేశ దౌత్య కార్యాలయం) నడిపే వసతి గృహంలో, భారతదేశానికి తిరిగి వెళ్ళేంత వరకూ ఉండచ్చు.



- 30 ఏళ్ళ కంటే తక్కువ వయసు ఉన్న ఆడవారు ఇంటిపని కోసం వలస వెళ్లడాన్ని భారత ప్రభుత్వం నిషేధిస్తోంది. ఒకవేళ మీకు 30 ఏళ్ళ కంటే తక్కువుంటే, మీరు ఇండియన్ ఎంబసీని ప్రత్యక్షంగా లేదా వారి టెలిఫోన్ హాట్‌లైన్ ద్వారా కానీ సంప్రదించండి.

## యువ ప్రవాసీయులకి ప్రత్యేక సూచనలు



- 16 ఏళ్ళకంటే తక్కువున్న పిల్లలు, వాళ్ళు ప్రవాసీయులైనా సరే, ఖాతర్‌లో పనిచేయడానికి వీలు లేదు. ఒకవేళ మీకు 16 ఏళ్ళకంటే తక్కువుండి, మీతో ఎవరూ లేకపోతే(మరో తోడు కానీ లేదా కుటుంబ సభ్యుడు కానీ), మీ ఎంబసీలోని లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (కార్మిక మరియు సాంఘిక సంక్షేమ అధికారి) సహాయాన్ని కోరండి. అధికారులు అడిగినప్పుడు మీ వయసు గురించి అబద్ధం చెప్పకండి (ఏ ఇతర డాక్యుమెంటులో కూడా మీరు మీ వయసుని తప్పుగా పేర్కొనకండి).

## సురక్షితంగా ఉండటానికి మార్గాలు



- **మంచి జీతంతో తక్కువ కష్టపడే ఉద్యోగం ఇప్పిస్తానని ఎవరైనా మీతో స్నేహం చేస్తే జాగ్రత్తగా ఉండండి** – వాళ్ళు మీకు అబద్ధం చెబుతుండవచ్చు.
- **మరో పని ఇప్పిస్తామని చెప్పేవారి పట్ల లేదా మంచి ఉద్యోగాన్ని ఆశ చూపించేవారి పట్ల అప్రమత్తంగా ఉండండి** - మిమ్మల్ని పనిలో పెట్టడం ద్వారా వచ్చే కమీషన్ కోసం వారు అలా చెబుతుండవచ్చు. ఇటువంటి సందర్భాల్లో వారి కమీషన్ గురించే తప్ప మీ క్షేమాన్ని వాళ్ళు పట్టించుకోకపోవచ్చు.
- **మీ పాస్‌పోర్టుని లేదా గుర్తింపు డాక్యుమెంట్లని ఎవరైనా పెట్టుకుంటామని అడిగేవారి పట్ల జాగ్రత్తగా ఉండండి** - దీని వల్ల మీరు ఇబ్బందుల్లో పడతారు, ఎందుకంటే ఎక్కడికి వెళ్ళాలన్నా మీ దగ్గర ఈ డాక్యుమెంట్లు ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ మీ పాస్‌పోర్టుని బ్రోకర్ దగ్గర కానీ లేదా మీ యజమాని దగ్గర కానీ ఇవ్వకండి - మీ పాస్‌పోర్ట్ అనేది మీ వ్యక్తిగత ఆస్తి, దాన్ని మీ దగ్గరే పెట్టుకునే హక్కు మీకుంది.




- **కొత్తవాళ్ళని నమ్మకండి!** స్నేహపూరితంగా ఉండే వాళ్లైనా సరే - ఆడైనా లేదా మగైనా - నమ్మకండి. అయితే, ఇతర భారతీయ వలస కార్మికులతో స్నేహం చేయడానికి ప్రయత్నించండి.
- **దారులు తెలిసిపెట్టుకోండి.** మీకు దగ్గరిలోని మతపరమైన ప్రదేశాలు, పోలీసు స్టేషన్లు, ఆసుపత్రులు మరియు సహాయ కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలిసిపెట్టుకోండి. మీరు ఇబ్బందుల్లో ఉంటే, ఈ ప్రదేశాలు మీకు ఆవాసం కల్పిస్తాయి.
- **మిమ్మల్ని అధికారులతో రిజిస్టర్ చేయిస్తానని లేదా మీకు వర్క్ పర్మిట్ ఇప్పిస్తానని చెప్పే బ్రోకర్ మాటలను విశ్వసించకండి.** ఒకవేళ మీరొక యజమాని దగ్గర ఇదివరకే రిజిస్టర్ చేసుకొని ఉండి, ఆ యజమానితో పనిచేయడానికి మీ దగ్గర కచ్చితమైన వర్క్ పర్మిట్ ఉంటే, దాన్ని రెన్యూ చేయించడం మీ యజమాని బాధ్యత.



## సాయాన్ని పొందటం

**ఇంటికి ఫోన్ చేయడం.** మీరు ఖతార్‌లో నివసిస్తూ, ఇంటికి ఫోన్ చేయాలనుకుంటే, మొదట 0091 డయల్ చేసి, మీ స్థానిక ఏరియా కోడ్ మరియు నంబర్ డయల్ చేయండి. మొబైల్ నంబర్‌కి ఫోన్ చేయడానికి, 0091 డయల్ చేసి, తరువాత 10-అంకెల మొబైల్ నంబర్ డయల్ చేయాలి.

### ఏ సందర్భంలో ఉన్నా సరే, ప్రతీ ఒక్కరికీ సాయాన్ని పొందే హక్కుంది !

మీకు ఈ బుక్లెట్‌లో ఉన్న ఏ విషయం అర్థం కాకపోయినా లేదా మీకు సాయం కావాల్సివచ్చి అధికారుల దగ్గరికి వెళ్ళడానికి మీరు భయపడుతున్నా,కింద ఇచ్చిన సంస్థలలో సాయం కోసం సంప్రదించవచ్చు. ఇలా చేయడం వల్ల, అరెస్ట్ చేస్తారేమో, స్వదేశానికి పంపిస్తారేమో అని సందేహపడక్కర్లేదు.



### ఇండియన్ ఎంబసీతో రిజిస్టర్ చేసుకోండి

మీరు ఖతార్‌లోకి అడుగుపెట్టగానే, అక్కడున్న ఇండియన్ ఎంబసీ(భారతదేశ దౌత్య కార్యాలయం)తో రిజిస్టర్ చేసుకోవడం చాలా మంచిది, ఎందుకంటే మీకు సాయం అవసరమైనా లేదా మీరు ఇబ్బందుల్లో చిక్కుకున్నా, ఎంబసీ అధికారులు మీకు సాయం చేస్తారు.

| | |
|---|---|
| **ఎంబసీ ఆఫ్ ఇండియా** | విల్లా నెం.19, స్ట్రీట్ నెం. 828,<br>ఏరియా నెం. 42, వాడి అల్ నీల్,<br>ఓల్డ్ హిలాల్ ఏరియా, P.O. బాక్సు 2788, దోహా, ఖతార్<br>టెలి: 00-974-4425-5777, 00-974-4467-0448<br>లేబర్ హెల్ప్‌లైన్ 00-974- 44255704<br>వెబ్‌సైటు: www.indianembassyqatar.org |
| **ఇండియన్ కమ్యూనిటి బెనవలెంట్ ఫండ్ (ICBF)** | P.O. బాక్సు 2788, దోహా, ఖతార్<br>ఈమెయిల్: benevolent@hotmail.com<br>**చీఫ్ కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్**<br>టెలి(కార్యాలయం): 00-974-4467-2022<br>టెలి(నివాసం): 00-974-4467-4039<br>ఈమెయిల్: consular@qatar.net.qa |

## ప్రభుత్వేతర సంస్థలు

**ఖతార్ రెడ్ క్రిసెంట్ సొసైటి**

ఓల్డ్ సలాటా, అల్ మినా వీధి,
P.O. బాక్సు 54490
దోహా, ఖతార్
టెలి: 00-974-4402-7777
ఈమెయిల్: nfo@qrcs.org.qa
వెబ్ సైటు: www.qrcs.org.qa

## ప్రభుత్వ సంస్థలు

ఒకవేళ యజమానికి, కార్మికుడికి తగాదా పరిష్కారం కాకపోతే, ఆ ఘటన జరిగిన సంవత్సరం లోపల కార్మికుడు ఆ ఘటనని మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ సోషల్ అఫైర్స్(కార్మిక మరియు సామాజిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ)కి లేదా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ - NHRC(జాతీయ మానవ హక్కుల కమిటీ)కి ఫిర్యాదు చేయవచ్చు. NHRC కూడా మానవ హక్కుల ఉల్లంఘనలతో వ్యవహరిస్తుంది. వివరాలకు, సందర్శించండి www.nhrc-qa.org.

**మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ సోషల్ అఫైర్స్(MOLSA)**
డాల్ఫిన్ టవర్ పక్కనున్న డిప్లొమాటిక్ ఏరియా, దోహా, ఖతార్
టెలి: 00-974-5504-0410, కాల్ సెంటర్ : 00-974-4424-1101
ఈమెయిల్: mosa@mosa.gov.qa, వెబ్ సైటు: www.molsa.gov.qa

---

**ద నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ(NHRC)( జాతీయ మానవ హక్కుల కమిటీ)**
P.O. బాక్సు 24104
సౌక్ అల-రావ్డా, సల్వా రోడ్, దోహా, ఖతార్
టెలి: 00-974-4404-8844, హాట్ లైన్ : 00-974- 6662-6663
ఈమెయిల్: nhrc@qatar.net.qa వెబ్ సైటు: www.nhrc-qa.org
NHRC లీగల్ డిపార్ట్మెంట్ టెలి: 00-974-4444-4012
ఈమెయిల్: nhrc@qatar.net.qa
NHRC పబ్లిక్ రిలేషన్స్ టెలి: 00-974-4431-4801
ఈమెయిల్: pr@qatar.net.qa

## హెల్ప్ లైన్ నెంబర్లు

| | |
|---|---|
| పోలీసు ఎమెర్జెన్సీ | 999 |
| కార్మిక మరియు సామాజిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ | హాట్ లైన్: 800-6611 |
| MOLSA కాల్ సెంటర్ | 00-974-4424-1101 |
| ద నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ(NHRC) | 00-974-4444-4012 |
| ఇమిగ్రేషన్ మరియు పాస్‌పోర్ట్ కంట్రోల్ | 00-974-4465-6615 |

## ఇండియన్ ఎంబసీతో రిజిస్టర్ చేసుకున్న సాంస్కృతిక సంస్థలు

భారత ప్రవాసీయులు ఖతార్‌లోఅతిపెద్ద సమూహం, ఖతార్ దేశ జనాభాలో వీరు 24% ఉన్నారు. భారతీయ ప్రవాసీయుల అధికారిక సంస్థ, ఇండియన్ కల్చరల్ సెంటర్. ఖాతర్ లోని భారత సమాజపు క్రీడలు, సామాజిక మరియు సాంస్కృతిక కార్యక్రమాల పురోగతికి ఇండియన్ ఎంబసీ సంరక్షణలో పనిచేస్తోంది. వివరాలకు, సందర్శించండి www.iccqatar.com. ఇండియన్ కల్చరల్ సెంటర్ తో రిజిస్టర్ చేసుకున్న కొన్ని అసోసియేషన్లను ఈ కింది పట్టిక ఇస్తోంది.

| సంస్థ | చిరునామా |
|---|---|
| సంస్కృతి | న్యూ సలాతా<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-4467-3900;<br>ఈమెయిల్: info@sanskritiqatar.com |
| ఇండియన్ వుమెన్స్ అసోసియేషన్ | P.O. బాక్సు 2788<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-87-2709<br>ఈమెయిల్: iwadoha@gmail.com |
| ఇండియన్ సోషల్ సెంటర్ | అల్ అయిన్<br>P.O. బాక్సు 1620<br>టెలి: 00-971-3-642-080 |
| ప్రవాసీ దోహా | P.O. బాక్సు 3256<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-442-8528<br>ఈమెయిల్: pravasidoha@sify.com |
| ఇండియన్ కల్చరల్ సెంటర్ | P.O. బాక్సు 4793<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-674-264 |
| ఖతార్ కేరళ ముస్లిం కల్చరల్ సెంటర్ | P.O. బాక్సు 3696<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-468-5866, 00-971-226-171 |

| సంస్థ | చిరునామా |
| --- | --- |
| ఖతార్ గోవన్స్ స్పోర్ట్స్ క్లబ్ | P.O. బాక్సు 18716<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-43-2647 |
| ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బీహార్ అండ్ జార్ఖండ్(IABJ) | P.O. బాక్సు 2388<br>టెలి: 00-974-468-6607 |
| ఇండియన్ ఓవర్సీస్ కల్చరల్ కాంగ్రెస్ | P.O. బాక్సు 5483<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-42-8944 |
| ఇండియన్ ఇస్లామిక్ అసోసియేషన్ | దోహా, ఖతార్<br>టెలి: 00-974-41-9341 |
| కర్ణాటక సంఘ | P.O. బాక్సు 91914<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-68-2986 |
| కర్ణాటక ఉర్దూ మర్కజ్ | P.O. బాక్సు 4793<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-691-264 |
| మహారాష్ట్ర మండల్ | P.O. బాక్సు 5177<br>దోహా, ఖతార్<br>టెలి(కార్యాలయం): 00-974-41-6565, 00-974-43-8945<br>టెలి(నివాసం): 00-974-551-6586 |
| ఖతార్ తెలుగు అసోసియేషన్ | దోహా, ఖతార్<br>టెలి: 00-974-41-2206 |
| తెలుగు కళా సమితి | P.O. బాక్సు 13170<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-44-1046, 00-974-44-0296 |
| తులు కుట్టా | P.O. బాక్సు 8246<br>దోహా, ఖతార్<br>టెలి: 00-974-43-2800, 00-974-69-2121 |

## మీకు హక్కులున్నాయి - అలాగే బాధ్యతలూ ఉన్నాయి !

మీ హక్కులు, బాధ్యతలని గురించి తెలుసుకోవడం వల్ల మీరు వేధింపులకు గురికాకుండా,
గురికాకుండా, ఖతార్‌లో మీ సమయాన్ని క్షేమంగా, లాభదాయకంగా గడపవచ్చు.

## అప్రమత్తంగా ఉండండి !

ఖతార్‌లో సురక్షితంగా ఎలా జీవించాలి, పనిచేయాలి అన్నదానిపై ఈ పుస్తకం సలహాలను ఇస్తుంది అలాగే మీకు సాయం కావాలంటే ఏం చేయాలో చెబుతుంది.

## తెలివిగా ప్రయాణించండి - తెలివిగా పనిచేయండి !



ఈ గైడుని ILO దక్షిణాసియా వలస కార్మికుల వ్యవహారాల ప్రాజెక్టు తయారుచేసింది.
ILO GMS TRIANGLE ప్రాజెక్టు పొందుపరిచిన గైడ్‌ని ఆధారంగా దీన్ని రూపొందించటం జరిగింది.
ఈ ప్రాజెక్టుకు యూరోపియన్ యూనియన్ నిధులను అందిస్తోంది.
సురక్షితమైన వలసకి మద్దతు, వలస కార్మికుల హక్కుల రక్షణ

International Labour Organization